

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న మహవీర్ హరిణవనస్థలి డీర్ పార్కు అసోసియేషన్ సభ్యులు

వాకర్స్‌కు కనీస సదుపాయాలు కల్పించండి

మన్సూరాబాద్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని మహవీర్ హరిణవనస్థలి డీర్ పార్కులో వాకర్స్ కోసం కనీస సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని పార్కు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం సుధీర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మహవీర్ హరిణవనస్థలి డీర్ పార్కు అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ నిత్యం 500మంది వాకింగ్ చేసేందుకు వచ్చే ఈ పార్కులో ఓపెన్ జిమ్, వాటర్ ప్యూరిఫయర్, యోగా షెడ్డు వంటి సదుపాయాలు కల్పించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మూడు రోజుల్లో పార్కును సందర్శించి అవసరమైన కనీస సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు జగదీష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, యోగా సాధన అధ్యక్షుడు లింగారెడ్డి, లక్ష్మారెడ్డి, సునీల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఈత కొలనును ప్రారంభిస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

వేసవిలో సేదతీరేందుకు ఈత కొలనులు దోహదం

మన్సూరాబాద్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): వేసవి కాలం ఎండల తీవ్రత దృష్ట్యా సేద తీరేందుకు ఈత కొలనులు ఎంతగానో దోహదపడతాయని జీహెచ్ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని సహారా ఎస్టేట్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఈత కొలనును ఆదివారం సహారా ఎస్టేట్స్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ జానీ, సభ్యులతో కలిసి నర్సింహారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సుదర్శన్‌రెడ్డి, శేఖర్, మహేష్, చందర్‌రావు, వెంకటాద్రి, రాఘవేందర్, బీజేపీ మన్సూరాబాద్ అధ్యక్షుడు మునగాల హరీష్‌రెడ్డి పాల్గొన్నారు.



విలువిద్యలో బంగారు పతకం సాధించిన హాస్యను సన్మానిస్తున్న ముదిరాజ్ సహకార సంఘం చైర్మన్ బాల్‌రాజ్ ముదిరాజ్ తదితరులు

ఒలింపిక్‌లో హాస్య ఆడి దేశానికి పేరు తీసుకురావాలి

● ముదిరాజ్ సహకార సంఘం చైర్మన్ బాల్‌రాజ్ ముదిరాజ్

హయత్‌నగర్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి విలువిద్య పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొని బంగారు పతకాన్ని సాధించిన హయత్‌నగర్‌కు చెందిన మామిడిపల్లి హాస్యను ఉగాదిని పురస్కరించుకుని హయత్‌నగర్ ముదిరాజ్ సహకార సంఘం తరఫున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సహకార సంఘం చైర్మన్ ఆకిటి బాల్‌రాజ్ ముదిరాజ్ హాస్యను శాలువతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని కోరారు. హాస్య రాష్ట్రం తరఫున పాల్గొని బంగారు పతకం సాధించడం గర్వంగా ఉందన్నారు. హాస్య మరింత క్రీడా నైపుణ్యాన్ని పెంచుకుని ఒలింపిక్‌లో పాల్గొని దేశానికి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పిడుగు సురేష్ ముదిరాజ్, లింగం శ్రీనివాస్ ముదిరాజ్, గుడాల మల్లేష్ ముదిరాజ్, నీరుడు రాజు, లింగం, సందీప్, చైతన్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ప్రధాని మన్‌కీ బాత్‌ను వీక్షిస్తున్న కాశం వెంకటేశ్వర్లు, సామ రంగారెడ్డి

ప్రధాని మన్‌కీ బాత్ వీక్షణలో బీజేపీ నేతలు

మన్సూరాబాద్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదివారం నిర్వహించిన మన్ కీ బాత్‌ను మన్సూరాబాద్ సహారా ఎస్టేట్స్ సీనియర్ సిటిజన్స్ ఫోరం భవన్‌లో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశం వెంకటేశ్వర్లు, పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డిలు వీక్షించారు. కార్యక్రమంలో బీజేపీ మన్సూరాబాద్ అధ్యక్షుడు మునగాల హరీష్‌రెడ్డి, నాంపల్లి రామేశ్వర్, కొత్రా రవిశంకర్, కృష్ణారెడ్డి, నూతి శ్రీనివాస్, కృష్ణమరాజు, చెక్క అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

ఉగాది కవితా పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న అతిథులు

వనస్థలిపురం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): వనస్థలిపురం భక్త సమాజం, సంస్కార భారతి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది కవితా పోటీల విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం ఆదివారం కనులపండువగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెలుగు భాషా, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఉగాది కవితా పోటీలకు సహకరించిన పలువురు దాతలకు కార్యక్రమ నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సీహెచ్.వి.ఆర్.కే మూర్తి, పెల్లూరి సత్యనారాయణ, మంగపతిరావు, పివిఎల్ నారాయణరావు, గోపరాజు సంగమేశ్వరరావు పాల్గొన్నారు.

శుభోదయకాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గం

చంపాపేట : చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని శుభోదయకాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ సంక్షేమ సంఘం భవనంలో జరిగిన సమావేశంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గ్యారాల శ్రీకాంత్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా పాముల మల్లేష్, శ్రీధర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా విశ్వనాథ్‌గౌడ్, కార్యదర్శిగా విజయరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా పరమేష్‌సాగర్‌ను ఎన్నుకున్నారు. కాలనీ ప్రతినిధులు శ్రీకాంత్‌గౌడ్, కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు.



మన్సూరాబాద్ పోచమ్మ ఆలయంలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కొప్పుల విఠల్‌రెడ్డి, సభ్యుల పూజలు



ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శ్వేతారెడ్డి, సొసైటీ సభ్యులు



ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో పంచాంగ పఠనం చేస్తున్న అర్చకుడు శ్రీనుస్వామి, పక్కన కమిటీ చైర్మన్ మాణిక్‌రెడ్డి, కార్యదర్శి శంకర్

ఘనంగా ఉగాది వేడుకలు

ఎల్బీనగర్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): వసంత రుతువు ఆగమన వేళ విశ్వావసు నామ సంవత్సరానికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ నూతన సంవత్సర ఉగాది వేడుకలను ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, సరూర్‌నగర్, నాగోల్, మన్సూరాబాద్, బాలాపూర్, మీర్‌పేట్, సైదాబాద్, మలక్‌పేట, మాదన్నపేట, పరిసరాలలో ప్రజలు భక్తిశ్రద్ధలు, ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఆదివారం ప్రజలు షడ్రుచులతో కూడిన పచ్చడి సేవించి ఇతరులకు ఇచ్చి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండుగ సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సరూర్‌నగర్ వెంకటేశ్వరకాలనీలోని వేంకటేశ్వరాలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం వేదపండితులచే వేదపఠనం చేశారు. సాయంత్రం పాలెపు రాజేష్‌శర్మ పంచాంగ శ్రవణంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. వాసవీ కాలనీలో అష్టలక్ష్మీ ఆలయంలో ఉగాది సందర్భంగా ప్ర త్యేక పూజాధికాలు నిర్వహించారు. సాయంత్రం పంచాగాన్ని సుధాకర్ ఇండస్ట్రీస్ సీఎండీ మీలా జయదేవ్ ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, ఆలయ చైర్మన్ సోమ సురేష్‌కుమార్, ఫౌండర్ చైర్మన్ చంద్రశేఖర్‌గుప్తాలతో కలిసి ఆవిష్కరించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ మరిగంటి లక్ష్మీనరసింహాచార్యులు పంచాంగశ్రవణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్ర ధాన కార్యదర్శి గంప జగన్, కోశాధికారి అయిత అంజయ్య, వైస్‌చైర్మన్ నాగమల్ల శ్రవణ్‌కుమార్, మాజీ చైర్మన్లు బందం దామోదర్, తేలుకుంట్ల రమేష్, మ్యాడం సుధాకర్‌గుప్తా, దాచేపల్లి శ్రీనివాస్, రంగయ్య పాల్గొన్నారు.

చంపాపేట, హస్తినాపురంలలో..

చంపాపేట : చంపాపేట, హస్తినాపురం డివిజన్‌లోని ప్రజలు ఉగాది వేడుకలను ఘనంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయంలోని ధ్యానాంజనేయస్వామి, వినాయకుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో భక్తుల రాకను పురస్కరించుకొని ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఆలయాన్ని అరటి, మామిడి తోరణాలతో అందంగా ముస్తాబు చేశారు.

హనమాన్ ఆలయంలో పంచాంగ శ్రవణం

చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయంలో ఆదివారం సాయంత్రం ఉగాది పండుగను పురస్కరించుకొని పంచాంగ శ్రవణం నిర్వహించారు. వేద పండితులు, అర్చకులు విశ్వావసు నామ నూతన తెలుగు సంవత్సరంలో జరుగు ఫలితాలను వ్యక్తుల రాశుల వారిగా వివరించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. శ్రీమతి దీపికారెడ్డి శిష్యురాలు కుమారి వినుకొండ నాగ సింధుజ ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఎంతగానో అలరించింది. కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్.లావణ్య, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

సైదాబాద్, మాదన్నపేట పరిసరాలలో..

సైదాబాద్ : ఉగాది వేడుకలను సైదాబాద్, మలక్‌పేట, మాదన్నపేట, పరిసరాలలో ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చావునీ ఉప్పరిగూడ రామాలయం, సైదాబాద్ కాలనీ రామాలయం, ఎస్‌బీహెచ్ కాలనీ కోదండ రామాలయం, మాతామైదాన్‌లో విజయదుర్గామాత ఆలయం, జీవనజ్యోతి సంఘంలోని జయదుర్గ ఆలయాలలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఉప్పరిగూడ రామాలయంలో జరిగిన పంచాంగ శ్రవణంలో ఆలయ కమిటీ సభ్యులు సంపత్‌యాదవ్, నిరంజన్‌యాదవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ సొసైటీ ఆధ్వర్యంలో..

సీనియర్ సిటిజన్ సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో లక్ష్మినగర్ కాలనీలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ, అన్నదానం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి హాజరు కాగా సొసైటీ ప్రతినిధులు శేషగిరిరావు, ప్రసాద్‌రావు, రమేష్ పాల్గొన్నారు.

హయత్‌నగర్, తుర్కయంజాల్ పరిసరాలలో..

హయత్‌నగర్ : హయత్‌నగర్ డివిజన్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రజలు ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు ఆలయాల వద్ద పంచాంగ శ్రవణాన్ని పఠించి ప్రజలకు వివరించారు.

హయత్‌నగర్‌లోని అయ్యప్ప ఆలయం, ముదిరాజ్ సహకార సంఘం వద్ద సాయంత్రం 6.30 గంటలకు పంచాంగ శ్రవణం చేశారు. ప్రజలు తమ తమ రాశి ఫలాలను తెలుసుకున్నారు. ఉగాదిని పురస్కరించుకుని పలు ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి.



అష్టలక్ష్మీ ఆలయంలో పంచాంగ ఆవిష్కరణలో సుధాకర్ ఇండస్ట్రీస్ సీఎండీ మీలా జయదేవ్, ఎమ్మెల్సీ దయానంద్, సురేష్, చంద్రశేఖర్

మన్సూరాబాద్, నాగోల్ పరిసరాలలో..

మన్సూరాబాద్ : ఉగాది వేడుకలను మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో హిందువులు ఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పలు ఆలయాల్లో వేదపండితులు పంచాంగ శ్రవణం పఠించగా భక్తులు శ్రద్ధగా విన్నారు. ఈ సందర్భంగా విశ్వావసు నామ సంవత్సరం మంచి జరగాలని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

అందరికీ శుభం కలగాలి : ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

విశ్వావసు నామ సంవత్సరం ప్రజలందరికీ శుభం కలగాలని టీపీసీసీ ప్రచార కమిటీ కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా ఆకాంక్షించారు. నాగోల్‌లోని తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ఉగాది వేడుకలను జరుపుకున్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్ పరిసరాలలో..

అబ్దుల్లాపూర్‌మెట్ : ఉగాది వేడుకలను అబ్దుల్లాపూర్‌మెట్ మండల ప్రజలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని రచ్చబండ వద్ద పండితులు విశ్వావసు నామ సంవత్సర పంచాగ శ్రవణం చేశారు. ఈ సందర్భంగా పలువురు కొత్త సంవత్సరంలో తమ రాశి ఫలాలను చూసుకున్నారు. అనంతరం ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.

కొత్తపేట : కొత్తపేట డివిజన్ స్నేహపురి కాలనీలోని గోదా సమేత పద్మావతీ వేంకటేశ్వరస్వామి ఆలయం శ్రీనివాస కల్యాణ మండపంలో ఆదివారం సాయంత్రం సంప్రదాయబద్ధంగా విశ్వావసు నామ ఉగాది పంచాంగ శ్రవణం ఏర్పాటు చేశారు. ఆధ్యాత్మిక ప్రవచన కర్త డా.కాకునూరి సూర్యనారాయణమూర్తి ఉగాది పంచాంగ శ్రవణంలో రాశి ఫలాలు వివరించారు. అనంతరం వసంత నవరాత్రి ఉత్సవాలు, శ్రీమద్రామాయణ ప్రవచనం ప్రారంభమయ్యాయి. ఆధ్యాత్మికవేత్త డా.కోమాండూరి అరుంధతి శ్రీమద్రామాయణ ప్రవచనంలో రామాయణ విశేషాలను వివరించారు.



గడ్డిఅన్నారం సత్యనారాయణస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం



కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయంలో పంచాంగ పఠనం చేస్తున్న పండితులు



అష్టలక్ష్మీ ఆలయంలో పంచాంగ పఠనం చేస్తున్న వేదపండితులు శ్రీమాన్ మరిగంటి లక్ష్మీనరసింహాచార్యులు



వేంకటేశ్వరస్వామి ఆలయంలో పఠనం చేస్తున్న డా. సూర్యనారాయణమూర్తి

నేటి రంజాన్ ప్రత్యేక ప్రార్థనలకు సర్వం సిద్ధం

● ముస్తాబైన మసీదులు, ఈద్గాలు

సైదాబాద్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): రంజాన్ పర్వదిన ప్రత్యేక ప్రార్థనలకు సైదాబాద్, మాదన్నపేట, అక్బర్‌బాగ్‌లలో ఈద్గాలను ముస్తాబు చేశారు. ముస్లింలు నిర్వహించే సామూహిక ప్రార్థనల కోసం మసీద్, ఈద్గాల వద్ద జీహెచ్ఎంసీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అక్బర్‌బాగ్, మాదన్నపేట ఈద్గాలలో జరిగే సామూహిక ప్రార్థనల్లో సుమారు 20వేలకు పైగా ముస్లింలు ప్రార్థనలు చేసుకోవడానికి వీలుగా సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు. ఎండల దృష్ట్యా ఇబ్బందులు రాకుండా టెంట్‌లు ఏర్పాటు చేశారు. ప్రార్థనలకు ముందు కాళ్లు, చేతులు కడుగుకోవడానికి వీలుగా ప్రత్యేక నీటి వసతిని కల్పిస్తున్నారు.



ఈద్గాలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్



ముస్తాబైన మాదన్నపేట ఈద్గా

మాదన్నపేట ఈద్గాను పరిశీలించిన ఎమ్మెల్యే

మాదన్నపేట ఈద్గాను యాఖత్‌పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ ఆదివారం సందర్శించారు. ఈద్గా వద్ద ఏర్పాట్లను కమిటీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. సామూహిక ప్రార్థనలకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

బాలాపూర్ రామలింగేశ్వరాలయానికి

వెండి నాగాభరణం బహూకరణ

సరూర్‌నగర్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్‌లో గల రామలింగేశ్వరస్వామి ఆలయానికి స్థానిక భక్తుడు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యులు వెండి నాగాభరణం(నాగ పడగ) బహూకరించారు. ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం ఆయన తన సతీమణి జయమ్మ, కుమారులు శివకాంత్‌రెడ్డి-స్వాతి దంపతులు, ఓంకాశిరెడ్డి-శిరిజ దంపతులతో కలిసి బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి సమక్షంలో ఆలయ కమిటీ చైర్మన్ టేకుల శశిధర్‌రెడ్డికి సదరు ఆభరణం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ దాదాపు రూ.లక్షన్నర విలువ గల కిలో 255 గ్రాముల వెండితో ఈ ఆభరణం తయారు చేయించినట్టు చెప్పారు. మాజీ మేయర్ పారిజాతారెడ్డి మాట్లాడుతూ బాలాపూర్‌లోని రామలింగేశ్వరాలయం ఎంతో మహిమ గల శైవ క్షేత్రమని, ఆలయానికి వెండి నాగాభరణం మరింత శోభ తెస్తుందని అన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ భక్తుల అభీష్టానికనుగుణంగా ఆలయాన్ని తీర్చిదిద్దుతున్నామని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిల్ కాంగ్రెస్ మాజీ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ మహేశ్వరీజైహింద్‌కుమార్, నాయకులు ఇక్కె శ్రీనివాస్, పగడాల ఉమేశ్, తూళ్ల నరహరిగౌడ్, శ్రీశైలం పాల్గొన్నారు.



మాజీ మేయర్ పారిజాతారెడ్డి సమక్షంలో ఆలయ కమిటీ చైర్మన్ శశిధర్‌రెడ్డికి నాగాభరణం బహూకరిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యులు

ఆ మూడు చోట్లా పూర్తయితే ఆగేదేలే..!

● జాతీయ రహదారి 65 విస్తరణతో తగ్గనున్న ట్రాఫిక్ కష్టాలు

● పూర్తైన ఫ్లైఓవర్లపై దూసుకెళ్తున్న వాహనాలు

● రహదారిపై సాఫీగా రాకపోకలు



పెద్దఅంబర్‌పేట్ లక్ష్మారెడ్డిపాలెం వద్ద ఫ్లైఓవర్‌పై నుంచి వెళ్తున్న వాహనాలు



విస్తరణ అనంతరం 200 ఫీట్లతో జాతీయ రహదారి

అబ్దుల్లాపూర్‌మెట్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): విజయవాడ జాతీయ రహదారి-65పై ప్రయాణం అంటేనే వాహనదారుల్లో వణుకుపుట్టేది. ప్ర యాణ సమయంలో ఏ రూపంలో ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి. గమ్యం చేరే వరకు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం సాగించాల్సిన పరిస్థితి. ఆ సమయంలో అన్ని జాగ్రత్తలు పాటించినా జాతీ య రహదారిపై ఏదో ఒక చోట ప్రమాదం జరిగేది. అలా జరిగిన ప్రమాదాల్లో వందలాది మంది వాహనదారులు ప్రాణాలు కోల్పోగా మరెంతో మంది గాయాలపాలైన సంఘటనలు కోకొల్లలు. పూర్తి కావచ్చిన జాతీయ రహదారి విస్తరణతో ప్రమాదాలతో పాటు వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. ఇప్పటికే రోడ్డు పనులు పూర్తైన చోట వాహనదారులు దూసుకెళ్తుండగా.. పనులు ఆగిన మూడు ప్రధాన కూడళ్ల వద్ద మాత్రమే ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది.

సాఫీగా సాగుతూ..

జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం విజయవాడ జాతీయ రహదారి-65 అభివృద్ధికి సుమారు రూ.545కోట్లను వెచ్చించి ఏడాదిన్నర క్రితం విస్తరణ పనులు చేపట్టింది. ఎల్బీనగర్ నుంచి ఆందోళ్ మైసమ్మ ఆలయం దండుమల్కాపురం వరకు సుమారు 25 కిలోమీటర్ల వరకు విస్తరణ పనులు ప్రారంభించింది. 200 ఫీట్ల వెడల్పుతో ఎక్స్‌ప్రెస్ వేతో పాటు సర్వీసు రోడ్డులతో కలిపి మొత్తం 12 లైన్ల రోడ్డులను అభివృద్ధి చేస్తుంది. లోకల్ వాహనాలు సర్వీసు రోడ్డు మీదుగా.. చౌటుప్పల్ వైపు వెళ్లే వాహనాలు ఎలాంటి ట్రాఫిక్ ఆటంకాలు లేకుండా నేరుగా ఎక్స్‌ప్రెస్ వేపై నుంచి వెళ్లేలా నిర్మాణం చేశారు. ప్రస్తుతం రోడ్డు విస్తరణ పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. ఆందోల్ మైసమ్మ ఆలయం నుంచి అబ్దుల్లాపూర్‌మెట్ వరకు రెండు చోట్లా ఫ్లైఓవర్లతో పాటు సర్వీసు రోడ్డు పనులు పూర్తి అయ్యాయి. ఫ్లైఓవర్లతో పాటు సర్వీసు రోడ్లపై వాహనాల రాకపోక లు సాగుతుండడంతో ట్రాఫిక్ ఫ్రీగా మారింది. మెట్ చౌరస్తా పనులు పెండింగ్‌లో ఉండగా రామోజీఫిల్మ్‌సిటీ నుంచి పెద్దఅంబర్‌పేట్ మీదుగా హయత్‌నగర్ బావార్చీ హోటల్ వరకు పనులు పూర్తయ్యాయి. పెద్దఅంబర్‌పేట్ చెక్ పోస్టు, లక్ష్మారెడ్డిపాలెం వద్ద ఫ్లైఓవర్లపై నుంచి వాహనాలు దూసుకెళ్తున్నాయి. హయత్‌నగర్ ఆర్టీసీ కాలనీ నుంచి వనస్థలిపురం అక్కడి నుంచి చింతలకుంట వరకు పనులను పూర్తి చేశారు. రోడ్డు విస్తరణ జరిగిన ప్రాంతాల్లో గతంతో పోలిస్తే చాలా ట్రాఫిక్ సమస్య తీరిందని పలువురు వాహనదారులు పేర్కొన్నారు.

మూడు చోట్లా ఆలస్యం..

జాతీయ రహదారి విస్తరణ పనులు దాదాపు పూర్తి కావచ్చిన మూడు ప్రధాన కూడళ్లలో విస్తరణ పనుల్లో ఆలస్యం జరుగుతుంది. వనస్థలిపురంలో ఫ్లైఓవర్ విషయంలో ఆలస్యానికి కారణం కాగా.. హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ కూడళ్లలో విస్తరణ పనులు ఇంకా మొదలు పెట్టలేదు. ఆయా కూడళ్లకు అటు, ఇటు పనులను పూర్తి చేశారు. విస్తరణలో భాగంగా కూడళ్లలో ఉన్న భవనాలను కోల్పోతున్న బాధితులకు పరిహారం చెల్లింపులపై సంసిగ్ధత నెలకొన్నట్లు తెలుస్తోంది. ఆయా కూడళ్లలో మెజర్‌మెంట్ కూడా పూర్తి చేసినట్లు తెలిసింది. దీనిపై ప్రభుత్వం, ఆర్అండ్‌బీ శాఖ నుంచి క్లియరెన్స్ ఇచ్చిన వెంటనే అక్కడ పనులు ప్రారంభించేందుకు కాంట్రాక్టర్ సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. త్వరలోనే జాతీయ రహదారి విస్తరణ పూర్తితో వాహనదారులకు ప్రమాదాలతో పాటు ట్రాఫిక్ సమస్యలు తీరనున్నాయి.

సమస్య పరిష్కారం కాగానే పనులు మొదలు పెడుతాం

దాదాపు విస్తరణ పనులు 75శాతం పూర్తి చేశాం. అక్కడక్కడ చిన్న చిన్న సమస్యలు ఉన్నాయి. హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్‌లో పరిహారం విషయంలో సమస్య ఉన్నది. వనస్థలిపురం సమస్య కూడా కొలిక్కివస్తుంది. అవి పరిష్కారం కాగానే పనులు చకచకా పూర్తి చేస్తాం.

- శరత్‌చంద్ర, ఏఈఈ, జాతీయ రహదారులు